Eenadu

Chennai Date: 18.01.08 Page No: 03

# స్ఫూర్తిప్రదాత ఎల్వీప్రసాద్: కరుణ

చెన్నై, జనవరి 17 (న్యూస్‌టుడే): అలనాటి ప్రముఖ నిర్మాత ఎల్వీ ప్రసాద్ సేవలు, వ్యక్తిత్వం అనన్య సామాన్యాలని ముఖ్యమంత్రి కరుణానిధి పేర్కొన్నారు. నందంబాక్కంలోని చెన్నై ట్రేడ్ సెంటర్‌లో గురువారం జరిగిన ఎల్వీ ప్రసాద్ శతజయంత్యుత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. తన ప్రసంగంలో ఎల్వీ ప్రసాద్‌తో తనకున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. అతిసామాన్య జీవితం ప్రారంభించిన ఆయన అత్యుత్తమ శిఖరాలకు చేరుకున్నారని పేర్కొన్నారు. ఆయన నిర్మించిన 'మనోహర', 'ఇరువర్ ఉల్లం', 'తాయిల్లా పిళ్లై' చిత్రాలకు తాను సంభాషణలు రాశానని గుర్తుచేశారు. 'తాయిల్లా పిళ్లై' శతదినోత్సవాలు జరుపుకుంటే రూ.10 వేలు అదనంగా ఇస్తానని చెప్పిన ఎల్వీ ప్రసాద్ మాట నిలుపుకున్నారని చెప్పారు. నేరుగా తన ఇంటికే వచ్చి ఆ మొత్తం అందజేశారని పేర్కొన్నారు. సినిమాల్లో సామాజిక సందేశాలు ఉండాలని తపనపడటం ఆయనకే చెల్లిందని కితాబిచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి దాసరి నారాయణ రావు మాట్లాడుతూ ఎల్వీ ప్రసాద్ సేవలు సినీ పరిశ్రమకి వరాలన్నారు. నేటికీ అవి ఆదర్శనీయాలని కొనియాడారు. దర్శకులు కె.బాలచందర్, మణిరత్నం, హిందీ నటుడు జితేంద్ర, నటులు కమల్‌హాసన్, అంజలీదేవి, షావుకారు జానకి, సరోజాదేవి తదితరులు కూడా పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన నటులు మన్సూర్ అలీఖాన్, సంగీత దర్శకుడు ఇళయరాజ ←

ప్రసంగిస్తున్న కరుణ. వేదికపై కేంద్ర మంత్రి దాసరి నారాయణరావు, నటుడు కమల్‌హాసన్, అంజలీదేవి, షావుకార్ జానకి తదితరులు →

